@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 11 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక: 24 | పేజీలు: 04




# మోగిన నగారా

## నోటిఫికేషన్ నవంబర్ 3

- నామినేషన్ల ప్రారంభం నవంబర్ 3
- నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ నవంబర్ 10
- నామినేషన్ల పరిశీలన నవంబర్ 13
- నామినేషన్ల ఉపసంహరణ నవంబర్ 15
- పోలింగ్ నవంబర్ 30
- ఓట్ల లెక్కింపు డిసెంబర్ 3

### ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

**తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడత పోలింగ్**

**నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ - డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు**

**నవంబర్ 3న నామినేషన్ల స్వీకరణ - నామినేషన్లు దాఖలుకు చివరి తేదీ నవంబర్ 10**

**నవంబర్ 13న నామినేషన్ పత్రాల పరిశీలన - నవంబర్ 15న ఉపసంహరణ చివరి తేదీ**

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-అక్టోబర్9:

"ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం అసెంబ్లీ ఎన్నికలకు.. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు ఈసీ ప్రకటించింది."

తెలంగాణలో పాటు నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తున్నామన్నారు. 40 రోజుల్లో ఐదు రాష్ట్రాల్లో పర్యటించాం. ఐదు రాష్ట్రాల అధికారులు, పార్టీల నేతలతో చర్చలు జరిపామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్నాం అని తెలిపారు. తెలంగాణలో 119, ఛత్తీస్‌గఢ్‌లో 90, మిజోరాంలో 40, రాజస్థాన్‌లో 200, మధ్యప్రదేశ్‌లో 230 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ పేర్కొన్నారు. మొత్తంలో ఐదు రాష్ట్రాల్లో మిగతా 2లో..



# టూరిస్టులు వస్తరు జాగ్రత్త

- అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాం..
- 60 ఏళ్లు కాంగ్రెస్ చేసిందేమీ లేదు..
- నాటి పాలనకు నేటి బీఆర్ఎస్ పాలనకు సమీక్షించుకోండి
- రాష్ట్రం రాకముందు కరెంట్, నీళ్ల పరిస్థితి ఆలోచించాలి
- ఎన్నికలు వచ్చేసరికి నమ్మించి మోసం చేసే ప్రయత్నం
- సంక్రాంతి గంగిరెద్దుల వాళ్ళ మాదిరిగా వస్తున్నారు
- ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్
- ధర్మారెడ్డిని 70 వేల మెజార్టీతో గెలిపించాలి

నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-అక్టోబర్9:

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మం త్రి కేటీఆర్ జిల్లాల పర్యటనల్లో జోరు పెంచారు. ఇటీవలే వరంగల్‌లో రూ.900 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసిన మంత్రి.. మరోమారు ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్న మంత్రి.. తెలంగాణలో కేసీఆర్ మూడోసారి సీఎం అవ్వడం ఖాయమన్నారు. తెలంగాణలో కేసీఆర్ మూడోసారి సీఎం అవ్వడం ఖాయమని ఐటీ, పురపాలక శాఖ ల మంత్రి కేటీఆర్అ న్నారు. ఎన్నికల టూరిస్టులు వస్తారు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 60 ఏళ్ల కాంగ్రెస్ మిగతా 2లో..

## ప్రచారానికి గులాబీ బాస్

# కేసీఆర్ సిద్ధం

### ఈ నెల 15న బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల!

- అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేసే అవకాశం
- 15 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన ప్రారంభం
- 16న జనగామ, భువనగిరిలో బహిరంగ సభలు
- 17న సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో సభలు



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్9:

రాష్ట్రంలో ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినందున.. ప్రధాన రాజకీయ పార్టీలన్ని ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం అవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఈ నెల 15న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో సమావేశమవ్వనున్నారు. అనంతరం ఆ పార్టీ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. అదే రోజు బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవ్వనున్నారు. నవంబర్ 9న కోనాయపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల అనంతరం.. గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. అనంతరం కామారెడ్డిలోని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో బీఆర్ఎస్ వేగం పెంచింది. ఇప్పటికే ఓ వైపు కేటీఆర్, హరీష్ రావు.. మరోవైపు అభ్యర్థులు రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా.. ఈనెల 15 నుంచి గులాబీ దళపతి రంగంలోకి దిగనున్నారు. ఈనెల 15న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులతో కేసీఆర్ సమావేశం కానున్నారు. అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడంతో పాటు.. పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తారు. నామినేషన్లు వేసే సమయంలో జాగ్రత్తలు.. ఎన్నికల నియామళి, ప్రచార వ్యూహాలను అభ్యర్థులకు కేసీఆర్ వివరించనున్నారు. మిగతా 2లో..

## ఆరు గ్యారెంటీలే

# మా అభ్యర్థులు

- కేసీఆర్ రెస్ట్ తీసుకోవాల్సిన టైం వచ్చింది
- కొద్ది రోజుల్లో కేసీఆర్ పాలన నుంచి విముక్తి
- సచివాలయ నిర్మాణంలో కల్వకుంట్ల కుటుంబం దోపిడీ
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ధ్వజం



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్9:

తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ద్వారా రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్ పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి లభిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU అనునిత్యం - ప్రజా పక్షం

నేటి ఫోకస్ న్యూస్







## ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకులు

– బీజేపీ జెండావిష్కరించిన శ్రీకాంత్ బీమా

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
చారగొండ వెంకటేష్ అక్టోబర్ 9:

అచ్చంపేట మండల పరిధిలోని ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో అచ్చంపేట బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశాడు. అనంతరం సోమవారం మండల పరిధిలోని రంగాపూర్‌లో దర్గా తండలో శ్రీకాంత్ భీమా ఆధ్వర్యంలో నూతనంగా బిజెపి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ బీమా మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో గ్రామాలు దేశ వ్యాప్తంగా అదేవిధంగా తెలంగాణలో అభివృద్ధి చెందయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బిజేపీ ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల నిధులను ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య భద్రతను కల్పిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీదనని తెలిపారు, ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంతో ఘోష పడ్డామో, బిఆర్ఎస్ పాలనలో రైతులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలను పథకాల పేరుతో మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ దేని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజన్ సర్కారేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వరుకుప్పలా ఆంజనేయులు, అసెంబ్లీ కన్వీనర్ రేనయ్య, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బాలకృష్ణ యాదవ్, గిరిజన మోర్చా పత్యానాయక్, మహిళా మోర్చా నాయకురాలు కమల, మండల కార్యదర్శి కాత్రవత్ జ్యోతి, భూత్ అధ్యక్షుడు రమేష్, శ్రీకాంత్, గండికోట కృష్ణ, శంకర్, గండికోట తిరుపతయ్య, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ గోవింద్ అనిల్ కుమార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కవిత లండన్ పర్యటన

– హైదరాబాద్‌కు తిరుగు పయనం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్9:

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన మూడు రోజుల లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్ కు పయనమయ్యారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ ఆహ్వానం మేరకు లండన్ వెళ్లిన కవిత పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల పాత్ర అనే అంశంపై ఆ సంస్థ నిర్వహించిన సమావేశంలో కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. లండన్ లోని అంబేద్కర్ మ్యూజియాన్ని సందర్శించి ఆయనకు నివాళులర్పించారు. అదే విధంగా నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమిని యుకే ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం, రాజకీయాల్లో మహిళల పాత్ర, తెలంగాణ అభివృద్ధి, తన రాజకీయ ప్రయాణం వంటి వాటిపై ఆమె తన అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తన లండన్ పర్యటనను ముగించుకొని సోమవారం నాడు హైదరాబాద్ కి తిరుగు ప్రయాణమయ్యారు. లండన్ విమానాశ్రయంలో బీఆర్ఎస్, భారత్ జాగృతి కార్యకర్తలు మరియు ప్రవాస భారతీయులు ఆమెకు వీడ్కోలు తెలిపారు.

## నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్లు

– గజ్వేల్, కామారెడ్డిల్లో నామినేషన్‌కు ఏర్పాట్లు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్9:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్.. నవంబర్ 9వ తేదీన నామినేషన్లు దాఖలు చేయనున్నారు. గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుంచి కేసీఆర్ నామినేషన్లు సమర్పించనున్నారు. నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో భాగంగా 9వ తేదీ ఉదయం సిద్దిపేట నియోజకవర్గంలోని కోనాయపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు సీఎం కేసీఆర్. అనంతరం గజ్వేల్‌లో కేసీఆర్ మొదటి నామినేషన్ వేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కామారెడ్డిలో రెండవ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కామారెడ్డి బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు.

## రేవంత్ రెడ్డిని సీఎంను చేయాలి

– రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి

– టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్9:

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జంగయ్య యాదవ్(వజ్రేష్ యాదవ్) హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాట్లాడుతూ ఈసారి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ జంగయ్య యాదవ్(వజ్రేష్ యాదవ్) కే వస్తుందని కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. రాబోయే 50 రోజులు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా, జిల్లా మంత్రిగా ఉంది మేడ్చల్ జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. దళితుల భూములు లాక్కోవాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మంత్రి మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ల దగ్గర కోట్లాది రూపాయలను వసూలు చేశాడని ఆరోపించారు. ఇన్ని రోజులు ఏమీ చేయలేని నువ్వు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఇంకా అభివృద్ధి ఏమి చేస్తావు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎలా ఇస్తావని అన్నారు. మంత్రి మల్లారెడ్డి ఒక్క మున్సిపాలిటీలోనైనా ఒక్క ఆసుపత్రి ఏర్పాటు చేయలేదన్నారు. నిన్న ప్రజలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వకుండా వెదవ మాటలు చెప్పి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మంత్రి మల్లారెడ్డి అవినీతిని బట్టబయలు చేస్తామన్నారు. మల్లారెడ్డి అవినీతికి భూములు కబ్జా, కళాశాలలు కబ్జాలు సరిపోలేదన్నారు.

# మోగిన నగారా

(మొదటి పేజీ తరువాయి..)

679 శాసనసభ స్థానాలున్నాయని తెలిపారు. మిజోరాం శాసనసభ పదవీకాలం డిసెంబర్ 17, ఛత్తీస్‌గఢ్ జనవరి 3, మధ్యప్రదేశ్ జనవరి 8, రాజస్థాన్ జనవరి 14, తెలంగాణ శాసనసభ పదవీకాలం జనవరి 18 ముగియనున్నట్లు పేర్కొన్నారు. ఐదు రాష్ట్రాల్లో 8.2 కోట్ల మంది పురుష ఓటర్లు, 7.8 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇందులో 60.2 లక్షల మంది తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. తెలంగాణలోని మొత్తం 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్ల స్వీకరణ వచ్చే నెల 3న మొదలవుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ నవంబర్ 10. నవంబర్ 13న నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ నవంబర్ 15. మొత్తంగా చూస్తే నవంబర్ 3న మొదలయ్యే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 3తో ముగియనుంది. అంటే 3, 30,3 తేదీలు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల కోసం తెలంగాణలో 35,356 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేయనుంది. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే రెండున్నర వేలు ఎక్కువ. తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 17 లక్షల 32 వేల 727. తెలంగాణలో మొదటిసారి ఓటు వేస్తున్న యువ ఓటర్ల సంఖ్య 5 లక్షల 32 వేల 990. తెలంగాణతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలో ట్రాన్స్ జెండర్ ఓటర్ల సంఖ్య ఎక్కువుంది. తెలంగాణలో ప్రస్తుతం నమోదైన ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 2వేల 557. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన లెక్కల ప్రకారం తెలంగాణలో దివ్యాంగ ఓటర్ల సంఖ్య 5 లక్షల 6 వేల 493. ఈ ఎన్నికల్లో ఓటర్లకు ఓటింగ్ స్లిపుల పంపిణీ అన్నది గతంలో మాదిరి పోలింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు కాకుండా కనీసం వారం ముందు అందించే ప్రయత్నం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది.

## నేతల తలరాతలు మార్చేది మహిళా ఓట్లే!

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్ 9:

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మారనున్నారు. వివిధ పార్టీలు ఇప్పటినుంచే వారిని ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఏడాది డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ భవిష్యత్తును తే ల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. పరిశీలకుల అంచనా ప్రకారం ఓటు హక్కు వినియోగంలో పురుషుల కంటే నేడు మ హిళలే చైతన్య వంతంగా ఉన్నారు. అందుకే..మహిళల ఓట్లని కొల్లగొ ట్టేందుకు అన్ని రాజకీయ పక్షాలు తమ ప్రయత్నం ప్రారంభించాయి. ఇప్పటికే, రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం 3.17 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 1,58, 71,493, మహిళలు 1,58, 43,339 మంది ఉన్నారు. నిర్మల్, ఆదిలాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మ హిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మొత్తం 119 నియోజకవర్గాల్లో సగానికి పైగా స్థానాల్లో మహిళా ఓటర్లే అధిక సంఖ్యలో ఉన్నారు. పోటీ చేయాలనుకుంటున్న వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ఓటర్ల జాబితా పట్టుకుని తిరుగుతున్నారు. ఎన్నికల ఫ లితాలను శాసించే శక్తి మహిళలకే ఉందని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించాయి. వారు ఎటువైపు మొగ్గ చూపితే అటే విజయం వరించే అవకాశం ఉంటుందని పార్టీలు బలంగా నమ్ముతున్నాయి. మహిళా ఓటర్లలో సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉటుందని, వారిని ఆకట్టుకునేలా పథకాలు ఉంటే నమ్మకంగా ఓట్లు వేస్తారని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఇక, ఎన్నికల పక్రియలో మహిళల ప్రాధాన్యం, పాత్ర క్రమంగా పెరుగుతోంది. చరిత్రలో తొలిసారి.. 2019 ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. నాడు 67.2 శాతం మహిళలు ఓటు వేయగా, పురుషుల శాతం 67. ఇటీవల కర్ణాటకలో జరిగిన శాసనసభ ఎన్నికలు మహిళలు కేంద్రంగానే జరిగాయి. కర్ణాటకలో కాంగ్రెస్, బిహార్‌లో జెడియు, తమిళనాడు లో డిఎంకె, ఢిల్లీలో ఆప్ గెలుపు నకు మహిళా ఓట్ల అవసరాన్ని గుర్తించి పథకాలు ప్రకటించడాన్ని చూశాం. కర్ణాటకలో మహిళా పథకాలు విజయం అందించడంతో తెలంగాణ లోనూ అవే తరహా పథకాలు తెస్తామంటూ కాంగ్రెస్ ఇటీవల హామీలు ఇచ్చింది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మహిళా ఓటర్ల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి తమదైన శైలిలో ప్రయత్నిస్తున్నాయి. ఈ మేరకు మేనిఫెస్టోలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళల ఓట్లను దృష్టిలో పెట్టుకుని నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు డిపాజిట్.. వంట గ్యాస్ సిలిండర్‌పై రాయితీ.. బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రకటించనున్నట్లు సమాచారం. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. అధికార బిఆర్ఎస్ రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న కల్యాణ లక్ష్మి, న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్, ఆరోగ్య మహిళ, అమ్మఒడి వాహనాలు, వి హబ్, ఒంటరి మహిళలకు పెన్షన్ వంటి పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఈసారి పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు మరిన్ని వరాలు ప్రకటించే అవకాశం ఉంది. ఇక, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మితో ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి అమలు చేస్తామని ప్రకటించింది. బిజెపి మహిళలకు ప్రాధాన్యం ఇచ్చేలా మేనిఫెస్టో రెడీ చేసినట్లు తెలిసింది. సమావేశాలకూ ఎక్కువ మంది మహిళలు వచ్చేలా ప్రణాళికలు ఇంటింటి కాంగ్రెస్ పేరిట ప్రచారం నిర్వహిస్తున్న సదరు నేతలు ప్రచారంలో ఎక్కువగా మహిళలే ఉండే విధంగా చూస్తున్నారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులు ప్రచారానికి, సభలు, సమావేశాలకు ఎక్కువ మంది మహిళలు వచ్చే విధంగా ప్రణాళికలు రచిస్తున్నారు. వాళ్లయితేనే ఓపిక సహనంతో ఎక్కువ సేపు ఉంటారని, ప్రసంగాలు వింటారనే భావనతో ఎక్కువగా మహిళలు పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు స్థానిక సంస్థలకు చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు వారిని సమీకరిస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన ముఖ్యనేతలు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కువగా ఫోకస్ చేస్తూ వాటి గురించి ప్రచారంలో భాగంగా మహిళా ఓటర్లను ఆకర్షించే విధంగా మాట్లాడుతున్నారు. అభ్యర్థుల గెలుపోటముల్లో కీలకంగా మారనున్న మహిళా ఓటర్లను ఆకర్షించేందుకే ఇప్పటినుంచే ప్రయత్నాలు చేస్తున్నారు.

## ప్రచారానికి గులాబీ బాస్ కేసీఆర్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

తంతజఅదే సమయంలో అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల మేనిఫెస్టోను కేసీఆర్ విడుదల చేయనున్నారు. ఆసరా ఫించన్లు, రైతుబంధు సాయం పెంపు వంటి రైతు, మహిళ, బీసీ, మైనారిటీలు, యువతను ఆకర్షించేలా పలు హామిలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో బీఆర్ఎస్ సభలను నిర్వహించనుంది. ఈ నెల 15 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటన ప్రారంభం కానుంది. 15న హుస్నాబాద్‌లో సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభలో పాల్గొంటారు. 16న జనగామ, భువనగిరిలో కేసీఆర్ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. 17న సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాలో, 18న మధ్యాహ్నం 2 గంటలకు జడ్చర్లలో.. సాయంత్రం 4 గంటలకు మేడ్చల్ బహిరంగ సభల్లో గులాబీ దళపతి ప్రచారం నిర్వహిస్తారు. రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల జరిగే తేదీలను ప్రకటించింది. నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ మొదలయి.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు వరకు పూర్తి తేదీలను విడుదల చేసింది. దీంతో రాజకీయ పార్టీలన్ని ఎన్నికల ప్రచారం షెడ్యూల్ తయారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ఇచ్చింది. దీంతో పాటు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను త్వరలోనే విడుదల చేయనుంది. బీజేపీ కూడా ఈనెల 15న తమ అభ్యర్థులను ప్రకటించే పనిలో ఉంది.

## టూరిస్టులు వస్తరు జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)

ట్రాక్ రికార్డు, తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ ట్రాక్ రికార్డు మీ ముందే ఉందని ఎవరి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని ప్రజలే గమనించాలని మంత్రి కోరారు. పరకాలలో ధర్మారెడ్డిని 70 వేల మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ ప్రజలను కోరారు. నాటి కాంగ్రెస్.. నేటి బీఆర్ఎస్ పాలనను సమీక్షించుకోండని తెలిపారు. రాష్ట్రం రాకముందు కరెంట్, నీళ్ల పరిస్థితి ఆలోచించాలని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో.. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు, పేదింటి ఆడబిడ్డకు కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి కొనియాడారు. అలాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. దేశంలో రెండున్నర శాతం ఉన్న తెలంగాణ 30 శాతం అవార్డులు పొందుతుందన్నారు మంత్రి కేటీఆర్. ఒకప్పుడు ఆదర్శగ్రామం ఒక గంగాదేవిపల్లి ఉండేదని, ఇప్పుడు వందల గ్రాములు గంగదేవిపల్లి మాదిరిగా మారాయన్నారు. దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అరవై ఏళ్లు ఏమి చేయలేదు ఇప్పుడు ఎన్నికలు వచ్చే సరికి నమ్మించి మోసం చేసేందుకు సంక్రాంతి గంగిరె ద్దుల వాళ్ళ మాదిరిగా వస్తున్నారని, ఇప్పుడు పాల కుర్తిలో డాలర్లు దిగుతున్నాయన్నారు మంత్రి కేటీ ఆర్.. అంతేకాకుండా..'దయాకర్ రావు పై కాంగ్రె స్ వాళ్ళు చాలా కసితో ఉన్నారు. ఎర్రబెల్లి ని ఓడించేందుకు వందల కోట్లు ఖర్చు పెడుతారు. డబ్బులు డాలర్లు ఇస్తే తీసుకోండి.. ఓటు మాత్రం కారు గుర్తుపై వేయండి. ప్రమాణం చేయిస్తే తుపా ల్ తుపాల్ అని ప్రమాణం చేసి దయాకర్ రావు ను గెలిపించండి. ఇక్కడ కారు ఉంది. అక్కడ బేకార్ ఉంది. ఇక్కడ రైతుబందు ఉన్నాడు.. అక్కడ 60 ఏళ్ళు పీక్కుతిన్నా రాబందులు ఉన్నారు. ఇది ఎమ్మెల్యే ఎన్నిక కాదు.. మన రాష్ట్ర తలరాత మార్చే ఎన్నిక. కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యే ఎన్నిక. హ్యాట్రిక్ సీఎం అయితే ఢిల్లీని శాసిస్తారు' అని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తోన్న వేళ మంత్రి కేటీఆర్ జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇవాళ మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్య టించారు. భూపాలపల్లిలో నూతనంగా నిర్మించిన జిల్లా సమీకృత కలెక్టరేట్, పోలీస్ కార్యాలయం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి ప్రారంభించారు. ఈ నెల 6న వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలో రూ. 900 కోట్ల కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి కేటీఆర్.. నాలుగు రోజులు కూడా గడవక ముందే.. మరోసారి జిల్లాకు విచ్చేశారు.

## ఆరు గ్యారెంటీలే మా అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి..)

ఆరు గ్యారంటీల ద్వారా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయంతోనే ఆ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రకటించిందని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు.. కేసీఆర్ ఎక్కడ ఉన్నారని వెతకావాల్సిన పనిలేదు విమర్శించారు. తెలంగాణ ప్రజలను కల్వకుంట్ల కుటుంబం పట్టి పీడిస్తోందని ధ్వజమెత్తారు. సచివాలయ నిర్మాణంలో ఆ కుటుంబం దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇక ముందు కేసీఆర్ ఫౌంహౌస్ నుంచి బయటకు రావాల్సిన పనిలేదని ఎద్దేవా చేశారు. డిసెంబర్ నెలలో అద్భుతం ఆవిష్కరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు తీరలేదని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజాధనాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో సంపద పెంచాలని.. అది పేదలకు పంచాలని సూచించారు. సరైన పద్ధతిలో సంపదను పేదలకు పంచడం కాంగ్రెస్ విధానమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'కాంగ్రెస్ 6 గ్యారంటీలతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయి. తెలంగాణ ప్రజలను కల్వకుంట్ల కుటుంబం పట్టి పీడిస్తోంది. సచివాలయ నిర్మాణంలో కల్వకుంట్ల కుటుంబం దోపిడీకి పాల్పడింది. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ప్రకటించిన తర్వాత కేసీఆర్ ప్రజాక్షేత్రంలో లేరు. డిసెంబర్‌లో రాష్ట్ర ప్రజలకు విముక్తి లభిస్తుంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయంతోనే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రకటించింది. తెలంగాణ ప్రజలు.. కేసీఆర్ ఎక్కడ ఉన్నారని వెతకావాల్సిన పనిలేదు. కేసీఆర్ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం వచ్చింది. ఫౌంహౌస్ నుంచి కేసీఆర్ బయటకు రావాల్సిన పనిలేదని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో బస్సు యాత్ర చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. తాజాగా బస్సు యాత్ర షెడ్యూల్?ను ఆ పార్టీ వర్గాలు విడుదల చేశాయి. ఈ యాత్రలో ఏఐసీసీ నేతలు ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పాల్గొననున్నట్లు పేర్కొన్నాయి. ఈ బస్సు యాత్ర ద్వారా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నెల 15వ తేదీ నుంచి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని కాంగ్రెస్ వర్గాలు ప్రకటించాయి. వారం.. పది రోజుల పాటు ఈ యాత్ర కొనసాగునుందని ఆ పార్టీ నేతలు వెల్లడించారు. రోజుకి ఐదు నుంచి ఆరు నియోజకవర్గాల్లో ప్రచారం చేసేందుకు రూట్ మ్యాప్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధం చేస్తుంది. ఇందుకు సంబంధించి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో.. మంగళవారం రోజున రూట్ మ్యాప్‌తో పాటు ఇతర అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలంపూర్ నుంచి బస్సు యాత్రను ప్రారంభించనున్నట్లు సమాచారం.

## కాంగ్రెస్‌లో జోష్..

### తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల్లో ఆలోచన

### ఫలితాలు అనుకూలంగా ఉంటాయన్న సర్వేలు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్9:

ఎన్నికలు ప్రకటించగానే కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. గాంధీభవన్ సందడిగా మారింది. దీనికితోడు తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఇప్పటి వరకూ ఫలితాల్ని పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఒపీనియన్ పోల్స్ లో మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్ కన్నా ముందు ఉందని చెబుతున్నాయి. పూర్తిస్థాయి మెజార్టీ సాధించకపోయినా కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం ఉందని ముందస్తు సర్వేలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కనీసం ఐదు సీట్ల గ్యాప్ ఉంటుందని ఒపీనియన్ పోల్ చెబుతోంది. అయితే ఓటల్టు పోలరైజ్ అయితే.. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ గ్యాప్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే బీఆర్ఎస్ పార్టీ ఇంత దూకుడుగా ఉన్నా వెనుకబడిందన్న విశ్లేషణలు వస్తున్నాయి. తెలంగాణ ఏర్పాటు నుంచి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నారు. పదేళ్లుగా ఉన్న పాలన వల్ల ప్రజల్లో అధికార వ్యతిరేకత అనేది సహజంగానే పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ అధికార వ్యతిరేకత తగ్గించడానికి బీఆర్ఎస్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోంది. దళిత బంధు, బీసీ బంధు సహా అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. త్వరలో మైండ్ బ్లాంక్ అయ్యే పథకాలతో మేనిఫెస్టో ప్రకటిస్తామని చెబుతున్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ.. ఇలాంటి పథకాలు ప్రకటిస్తే... ఇప్పటి వరకూ ఎందుకు అమలు చేయలేదన్న ప్రశ్న వస్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి ఇ?బబందికరంగా మారింది. యాంటీ ఇన్‌కంబెన్సీని అధిగమించడం కత్తి మీద సవాల్‌గా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్క చాన్స్ అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత కాలంగా చేస్తున్నారు. అదే సమయంలో ఆరు గ్యారంటీ హామీల్ని ప్రకటించి జోరు మీద ఉన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటి నుండి .. ఆ పార్టీ పూర్తి స్థాయిలో జోష్ చూపిస్తోంది.



# వయ్యారాలు ఒలకబోసిన మీనాక్షి చౌదరి

'ఇచ్చట వాహనములు నిలుపరాదు'తో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది మీనాక్షి చౌదరి. ఈ ఆశించిన స్థాయిలో విజయం సాదించపోయినా.. మీనాక్షి నటన పేక్షకుల ను ఆకట్టుకుంది. ఆ క్రేజ్ తో మాస్ రాజా రవితేజ నటించిన ఖిలాడి లో ఛాన్స్ అందుకుంది. ఈ లో తన గ్లామర్ తోనూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది మీనాక్షి చౌదరి. ఇక ఇప్పుడు ఈ అమ్మడి దశ తిరిగింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే ఛాన్స్ అందుకుంది మీనాక్షి. గుంటూరు కారం లో సెకండ్ హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే వరుణ్ తేజ్ మట్కా లోనూ హీరోయిన్ గా చేస్తోంది. వీటితో పాటు తమిళ్ లో ఓ బడా హీరో లోనూ ఛాన్స్ అందుకుంది వినిపిస్తున్నాయి. ఇక సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్విస్తుంది మీనాక్షి చౌదరి. ఈ అమ్మడి అందానికి ఫిదా కానీ కుర్రాళ్ళు ఉండరేమో అంతలా ఆకట్టుకుంటుంది మీనాక్షి చౌదరి.





## 'యాత్ర-2' నుంచి ఫస్ట్‌లుక్ విడుదల

ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ జీవితంపై తెరకెక్కుతున్న సినిమా 'యాత్ర 2'. ఈ సినిమాకు మహీవీ రాఘవ్ దర్శకుడు. 2019లో విడుదలైన యాత్రకు ఇది సీక్వెల్. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన పాదయాత్ర ఆధారంగా తెరకెక్కిన యాత్ర సినిమా అప్పట్లో సంచలనం సృష్టించింది. వైఎస్సార్ పాత్రలో మలయాళ 'సూపర్ స్టార్' మమ్ముట్టి జీవించారు. ఇక యాత్ర 2లో కోలీవుడ్ స్టార్ జీవా.. వైఎస్ జగన్ పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. తాజాగా యాత్ర 2 నుంచి మేకర్స్ ఫస్ట్‌లుక్ విడుదల చేశారు. యాత్ర 2 ఫస్ట్ లుక్‌ను ఈరోజు ఉదయం మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ఫస్ట్ లుక్‌లో ఒకవైపు జీవా ఉండగా.. మరోవైపు మమ్ముట్టి ఉన్నాడు. మమ్ముట్టి, జీవా ఇన్‌టెన్స్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌లో 'నేనెవరో ఈ ప్రపంచానికి ఇంకా తెలియకపోవచ్చు కానీ ఒక్కటి గుర్తుపెట్టుకోండి.. నేను వైఎస్.రాజశేఖర్ రెడ్డి కొడుకుని' అంటూ పోస్టర్‌లో రాసుకోచ్చారు. ఫస్ట్ లుక్‌తో పాటు మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. యాత్ర 2 సినిమా 2024 ఫిబ్రవరి 8న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఏపీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో 'యాత్ర' సినిమాను తెరకెక్కించారు. అత్యంత ప్రజాదరణను పొందిన ఈ చిత్రంకు కొనసాగింపుగా వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా 'యాత్ర 2'ని తెరకెక్కిస్తున్నారు. 'యాత్ర' చిత్రాన్ని 2019 ఫిబ్రవరి 8న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'యాత్ర 2' ని కూడా అదే తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుండడం విశేషం. యాత్ర ఫస్ట్ పార్టులో మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించగా.. సెకండ్ పార్టులో మమ్ముట్టి సహా జీవా లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ పొలిటికల్ థ్రిల్లర్ సినిమాను త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.




## స్రవంతి చొక్కారపు అందాలు అదరహో..



బిగ్ బాస్ పుణ్యమా అని చాలా మంది అమ్మాయిలు పాపులర్ అయ్యారు. బయట పెద్దగా తెలియక పోయిన బిగ్ బాస్ గేమ్ షోకి వెళ్లడంతో మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. బిగ్ బాస్ గేమ్ షోతో మంది క్రేజ్ సొంతం చేసుకుంది. ఆటతోనే కాదు తన గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. బిగ్ బాస్ తర్వాత స్రవంతి ల్లో రాణిస్తుందని అనుకున్నారు. బిగ్ బాస్ పుణ్యమా అని చాలా మంది అమ్మాయిలు పాపులర్ అయ్యారు. బయట పెద్దగా తెలియక పోయిన బిగ్ బాస్ గేమ్ షోకి వెళ్లడంతో మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. బిగ్ బాస్ గేమ్ షోతో మంది క్రేజ్ సొంతం చేసుకుంది. ఆటతోనే కాదు తన గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. బిగ్ బాస్మరోసారి మెగా ఆఫర్ పట్టేసిన బుట్టబొమ్మ.. ? తర్వాత స్రవంతి ల్లో రాణిస్తుందని అనుకున్నారు. కానీ సోషల్ మీడియాలో స్రవంతి చొక్కారపు చాలా యాక్టివ్ గా ఉంటుంది. బిగ్ బాస్ తర్వాత ఓ రేంజ్ లో గ్లామర్ షోతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పెళ్ళైనా కూడా తరగని గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది స్రవంతి. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది స్రవంతి. తాజాగా స్రవంతి షేర్ చేసిన ఫోటోలు కుర్రకారు మతి పోగొడుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో ఓ రేంజ్ లో అందాలు ఆరబోసింది శ్రవంతి చొక్కారపు.